క్లుప్తంగా

కనులపండువగా జన్మాష్టమి వేడుకలు



అద్దేపల్లి(భట్టిప్రోలు): భట్టిప్రోలు పంచాయతీ అద్దేపల్లి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గోపూజ, తులసి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ కృష్ణునికి పంచామృత అభిషేక స్నపన, అనంతరం శ్రీ కృష్ణ పూజ, ఊయల సేవ, మహా నివేదన జరిపారు. సాయంత్రం నిర్వహించిన ఉట్లోత్సవంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాలను శ్రీ కృష్ణ యాదవ సమితి పర్యవేక్షించింది. పూజా కార్యక్రమాలు దీవి వేంకట నాగ శేషాచార్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఐలవరంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దీపాల నవీన్ ఆధ్వర్యంలో బాలబాలికలు కర్రసాము ప్రదర్శించారు.

కవయిత్రి అవార్డుకు ప్రభావతి ఎంపిక



భట్టిప్రోలు: విశ్వ సాహితీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనంకు భట్టిప్రోలు వాసి దొంతు ప్రభావతి కవయిత్రి అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం విజయవాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ ఆవరణలో జరిగే సమ్మేళన కార్యక్రమంలో ఆమె పాల్గొననున్నారు. కళావేదిక అధ్యక్షులు కొల్లి రమావతి ఆధ్వర్యంలో ట్రిపుల్ గిన్నీస్ ప్రపంచ రికార్డ్ అవార్డు గ్రహీత మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకోనున్నారు. ఆమె గత ఏడాది డిసెంబరులో కళానిలయం, సాంస్కృతిక సంఘ సేవా సంస్థ(హైదరాబాద్) ఆధ్వర్యంలో స్వర్ణ నంది పురస్కారాన్ని అందుకున్నారు.

సమాజాభివృద్ధికి జర్నలిస్టులు కృషి



బాపట్ల: సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం బాపట్ల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఘట్టమనేని సురేష్, జిల్లా కార్యదర్శి గొర్ల శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోటు ఉమామహేశ్వరరావు, యూనియన్ కోశాధికారి నరసింహారావు, ఉపాధ్యక్షులు ధర్మవరపు దుర్గా ప్రసాద్, రెడ్డి సుబ్బారావు, వెంకటేష్ గౌడ్, చంటి, చైతన్య, జంగం దాసు, సురేష్, చప్పిడి వెంకట్రావు, కరీం, గోపి తదితరు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

తెనాలి రూరల్: గంజాయి విక్రయిస్తూ తాగుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. త్రీ టౌన్ సీఐ ఎస్.రమేష్‌బాబు, ఎస్ఐ షేక్ కరిముల్లాకు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి పట్టణ మారిస్‌పేట నుంచి చుండూరు మండలం చినపరిమికి వెళ్లే మార్గంలో ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గంజాయి విక్రయిస్తూ, తాగుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 1,700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తెనాలి, గుంటూరు, పొన్నూరుకు చెందిన వారని పోలీసులు తెలిపారు.

ఘనంగా గంగానమ్మ తల్లి కొలుపులు



తెనాలి టౌన్: శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి భక్త బృంద సేవా సమితి రజక యూత్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ రజకచెరువు వద్ద గంగానమ్మ తల్లి కొలుపులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల మనోభీష్టాలు నేరవేర్చే గంగానమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శివకుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు, జలగం రామకృష్ణ, మల్లిబోయిన రాము, కుర్రా శ్రీను, మీరావలి, పెసర్లంక రమణ, మున్నిపల్లి వంశీ, ఎస్ఆర్‌కే శర్మ, బేతపూడి పవన్‌కుమార్, ప్రవీణ్, కొండా, పలువురు రజక యువత సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న వినాయక ప్రతిమలు

- నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విగ్రహాలు
- ముందస్తుగానే బుకింగ్‌లు
- గతేడాది కంటే రెట్టింపు ధరలు



విక్రయానికి సిద్ధమైన గణపతి



ఆకర్షనీయమైన రంగులతో సిద్ధంగా ఉన్న ఏక దంతుని ప్రతిమలు

చెరుకుపల్లి: ఈనెల 27 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో మండలంలో గణపతి నవరాత్రులకు ఉత్సవ కమిటీలు సన్నద్ధమయ్యాయి. మండల పరిధిలోని చెరుకుపల్లి, గుళ్లపల్లి గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో గణనాథుల విగ్రహాలను రూపకర్తలు సిద్ధం చేస్తున్నారు. ఆకర్షించే రంగులతో పాటు ఏటా నూతన ఆలోచనలతో ప్రతిమల్లో భిన్న ఆకృతులు ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీరు తయారు చేసే ప్రతిమల్లో శివ పార్వతులతో కలిసి ఉన్న గణపతి, శ్రీ వేంకటేశ్వరస్వామి అలంకరణలో గణపతి, ఇలా వివిధ అలంకరణలతో పాటు నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతిమలు తయారు చేస్తున్నారు. గ్రామాల్లోని ఉత్సవ కమిటీల అభిరుచులకు అనుగుణంగా వివిధ పరిమాణాల్లో బొజ్జగణపయ్య రూపాలను అందుబాటులో ఉండడంతో ముందుగానే బుకింగ్‌లు మొదలయ్యాయి. తయారీదారులు మాత్రం ఆయా విగ్రహాల కూర్పు, పరిమాణం బట్టి ఒక్కో విగ్రహానికి ఒక్కో ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు.

భారీగా పెరిగిన విగ్రహాల ధరలు..

వినాయక విగ్రహాల ధరలు గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది దాదాపు రెట్టింపు అయ్యాయి. గతంతో 5 అడుగుల విగ్రహాలను రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకూ విక్రయించేవారు. అదే పరిమాణం ఉన్న విగ్రహాలు ప్రస్తుతం రూ.15 వేలు వరకూ పలుకుతున్నాయి, 12, 13 అడుగుల విగ్రహాల డిజైన్లు, ఇతర దేవతామూర్తుల కాంబినేషన్, రంగులు, హంగులు ఉన్న విగ్రహాలు రూ.30 వేలకు పైనే ధర పలుకుతుంది.

ఎంత ఖర్చు అయినా సరే..

ఉత్సవాల నిర్వహణ ఎంత ఖర్చు అయిన తగ్గేదేలే.. అంటూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు, యువత ఇప్పటికే సమావేశాలు వేసుకుని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు, ఊరేగింపునకు డీజే సౌండ్, డప్పు వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు ముందుగానే అడ్వాన్సులు చెల్లించుకుని ఉత్సవాలకు సంసిద్ధమవుతున్నారు.

మండలంలో 300 ప్రతిమలు సిద్ధం..




మండలంలోని చెరుకుపల్లి, గుళ్లపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూడు షెడ్లలో 300 వినాయకుని విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ 130 ప్రతిమలకు అడ్వాన్సులు చెల్లించారు. ఈ విగ్రహాలు తయారు చేయడానికి 10 కుటుంబాలు స్త్రీ, పురుష తారతమ్యం లేకుండా పనిచేశాయి. రాజస్థాన్ నుంచి వచ్చి గత ఐదు నెలలుగా శ్రమించి ప్రజల అభిరుచులకు అనుగుణంగా తయారు చేశాము.

– ప్రకాష్ చరణ్, వినాయక విగ్రహాల తయారీ దారుడు

ఘనంగా గ్రామ దేవతలకు పూజలు



అద్దేపల్లిలో వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘీయులు



ప్రత్యేక అలంకారంలో అద్దేపల్లి గ్రామ దేవత

అద్దేపల్లి(భట్టిప్రోలు): సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించడం ప్రతి ఒక్కరి ధర్మమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భట్టిప్రోలు పంచాయతీ పరిధి అద్దేపల్లిలో ఆర్యవైశ్యులు శ్రావణమాసం పురస్కరించుకుని ఆదివారం గ్రామదేవత శ్రీ అడెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సామూహికంగా దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక అమ్మవారి చెట్టు వద్ద కూడా పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘీయులు పాల్గొన్నారు. పెదపులివర్రు గ్రామ దేవత శ్రీ గోగులమ్మ, శ్రీ దండిపార్వతి అమ్మవారికి సైతం విశేష పూజలను నిర్వహించారు.

నేడు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన



బాపట్ల అర్బన్: విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఆ విభాగం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లడాన్ని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించి జీవో జారీ చేసిందన్నారు. హాస్టల్స్‌లోకి ఎవరూ వెళ్లకుండా నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆ జీవోను రద్దు చేయాలని కోరుతూ నిరసన తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

మెరుగైన సమాజాన్ని రూపొందించుకోవాలి



దుస్తులు పంపిణీ చేస్తున్న చంద్రపాటి రామనారాయణ

బాపట్ల: ఒకరికి మరొకరు సహకరించుకోవడంతో మెరుగైన సమాజాన్ని రూపొందించవచ్చని చంద్రపాటి రామనారాయణ పేర్కొన్నారు. ప్రాణిక్ హీలింగ్, అర్హటిక్ యోగా గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గంగపుత్రపు కాలనీలోని 80 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రపాటి మాట్లాడుతూ.. కరాటేలో ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ స్థానంలో నిలిచిన చోవా కోక్ సుయ్ నమ్మిన సిద్ధాంతంతో హీలింగ్ పవర్ సాధించారన్నారు. ప్రతి ఒక్క మనిషి ఆరోగ్యంగా జీవించడానికి వారి దృఢమైన క్రమబద్ధీకరణ జీవిత ప్రణాళికతో సాధ్యమవుతుందన్నారు. తమ గురువు రవిశంకర్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, కార్యక్రమం సహాయకులు జె.విశ్వనాథ్, జగదీష్, బాలాజీ, తెల్లమేకల యశ్వంత్, షాలేంరాజు, కాలనీ అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, పెద్దలు గొల్ల సత్యం, మారం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం



కొల్లూరు: కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసగిస్తూ పబ్బం గడుపుతోందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని చినపులివర్రులో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాంగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను అమలు చేశారని.. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దున్నా వెంకయ్య, బాణాల యల్లయ్య, దున్నా సంతషరావు, మాజీ సర్పంచి బాణాల డేవిడ్‌రాజు, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు బాణాల తనీష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంవృద్ధిగా ఉన్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి



కావూరులో ఎరువులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి



చుండూరులో ఎరువుల షాపులో నిల్వ ఉన్న ఎరువులు

చెరుకుపల్లి: రైతులు ఎరువుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మండలంలో ఎరువులు సంవృద్ధిగా ఉన్నాయని మండల వ్యవసాయధికారి ఎండీ ఫారూక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 9,400 ఎకరాలు వరిపంట(వెదనాటు పద్ధతిలో) సాగ చేశారని అన్నారు. ఎరువులు సంవృద్ధిగా ఉన్నాయని తెలిపారు. కావూరు పీఏసీఎస్‌లో యూరియా, డీఏపీ ఎరువులను ఏవో, సొసైటీ నాయకులు మండవ తాతాజీ పలువురు నాయకులు రైతులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

చుండూరు(వేమూరు): చుండూరు మండలంలో రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బి.అదాం బాబు ఆదివారం తెలిపారు. మండలంలోని వ్యవసాయ సహకార సంఘంలో, ప్రైవేటు షాపుల్లో ఎరువులు అందుబాబులో ఉన్నాయన్నారు. మండలానికి యూరియా 129 మెట్రిక్ టన్నులు, డీఏపీ 131 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 200 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 39 మెట్రిక్ టన్నులు అందుబాబులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదన్నారు. ఎరువుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు.

అమర్తలూరు(వేమూరు): ఎరువులు మండలంలో పుష్కలంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఎం.హేమంత భరత్ కుమార్ ఆదివారం తెలిపారు. 5 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, ప్రైవేటు ఎరువుల షాపుల్లో 1,400 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ 750 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని తెలిపారు. యూరియా 120 మెట్రిక్ టన్నులు, డీఏపీ 143 మెట్రిక్ టన్నులు, 240 కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ఎక్కువగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని ఆయన పేర్కొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

రేపల్లె: ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి అవ్వారు మహేష్‌బాబు హెచ్చరించారు. మండలంలోని ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంతో పాటు ప్రైవేటు షాపులలో ఎరువుల నిల్వలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో 40 టన్నుల డీఏపీ, 19.8 టన్నుల యూరియా వచ్చిందన్నారు. మార్కెట్ యార్డులోని గుంటూరు డిస్ట్రిక్ట్ కో–ఆపరటివే సొసైటీలో 40 టన్నుల డీఏపీ నిల్వలు ఉన్నాయని చెప్పారు. కైతేపల్లి సొసైటీలో 55 టన్నుల యూరియా.. 60 టన్నుల డీఏపీ ఉందన్నారు. మండలంలోని అన్ని సొసైటీల్లో 378 టన్నుల యూరియా, 220 టన్నుల డీఏపీ, కాంప్లెక్స్ 320 టన్నులు ఉందని తెలిపారు. త్వరలో రైతు సేవా కేంద్రాల్లో కూడా ఎరువులు ఉంచుతామని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు అమ్మితే ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారులు ఉన్నారు.



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న మహేష్‌బాబు

కాలభైరవస్వామి విగ్రహ ప్రతిష్ట

తెనాలి: రూరల్ మండలం పెదరావూరు గ్రామంలోని శ్రీగంగా భ్రమరాంబ సహిత శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రీకాలభైరవస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. శ్రీసిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి ఆశీస్సులతో పెదరావూరుకు చెందిన పాటిబండ్ల కోటేశ్వరరావు, రవిచంద్రిక దంపతుల సహకారంతో ఈ ప్రతిష్టను చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.శ్యామ్‌సుందర బాబు, ఆలయ ప్రధాన పూజారి చావలి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రేపటి నుంచి అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో విధులు

సాక్షి ఎఫెక్ట్

వేమూరు: అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వినియోగంలో లేదని 'వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మూత' శీర్షికన ఆదివారం సాక్షిలో వార్త ప్రచురితమైంది. దీనిపై మండల వ్యవసాయాధికారి పి.ప్రేమసాగర్ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. వేమూరు నియోజకవర్గంలోని మార్కెట్ యార్డులో ఉన్న అగ్రి టెస్టింగ్ ల్యాబ్ 2025–26కు సంబంధించి ఇంత వరకూ విత్తనాలు నమూనాల పరీక్షల కోసం కోడింగ్ సెంటరు నుంచి రాలేదన్నారు. ఎరువుల నమూనా పరీక్షల పరికరాలకు నీటి సదుపాయం లేదన్నారు. ఇందులో భాగంగా గతంలో ఇద్దరు విస్తరణ అధికారులు విధులు నిర్వర్తించే వారని.. ఒక విస్తరణాధికారి ప్రమోషన్‌పై వెళ్లారని అన్నారు. ప్రస్తుతం ఒక విస్తరణాధికార పని చేస్తున్నారని తెలిపారు. విత్తనాల పరీక్షలు లేనందున మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రేపటి నుంచి విస్తరణ అధికారి వ్యవసాయ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో విధులు నిర్వహించనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

స్త్రీ శక్తి పథకంతోనూ మహిళలను మోసం

వైఎస్సార్ సీపీ వేమూరు సమన్వయకర్త అశోక్‌బాబు



దుండి పాలెం కార్యక్రమంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

చుండూరు(వేమూరు): స్త్రీ శక్తి పథకం పేరుతో కూటమి ప్రభుత్వం మహిళలను పూర్తిగా మోసం చేసిందని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి, నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. చుండూరు మండలంలోని దుండి పాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపిన కూటమి ప్రభుత్వం.. నేడు ఆ పథకాన్ని కొన్ని బస్సులకే పరిమితం చేసిందని ఆయన తెలిపారు. దీంతో సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. తల్లికి వందనం పథకం కూడా అందరికీ వర్తించలేదని ఆయన పేర్కొన్నారు. దీపం పథకాన్ని కూడా ఇలానే నీరుగార్చారని ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచెల భగవద్గీత, జెడ్పీటీసీ దాట్ల సౌజన్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచెల వెంకట రెడ్డి, సమ్మెట విజయ భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బొల్లెదు ప్రతాప్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్‌కు అభినందన కార్యక్రమం



గౌరవ డాక్టరేట్ అభినందన కార్యక్రమంలో నిర్వాహకులు

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన నంబూరు నాగభూషణరావు నీతి అయోగ్, మనం ఫౌండేషన్ తరపున 2025 గౌరవ డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కల్యాణ కళావేదిక శ్రీ సాయిబాబా మందిరం ఆవరణలో వెల్లటూరు వాసవి క్లబ్, మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు సీహెచ్‌వీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగం చేస్తూ.. విరమణ అనంతరం సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా ఆయన చేస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. సన్మాన గ్రహీత నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, శ్రీ సాయిబాబా మందిర కమిటీ చైర్మన్ తమ్మన రమేష్‌బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ తూనుగుంట్ల శ్రీధర్, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, భట్టిప్రోలు హైస్కూల్ చైర్మన్ చందలూరి రామకోటేశ్వరరావు, జోన్ చైర్మన్ బి.సుబ్బారావు, భట్టిప్రోలు, వెల్లటూరు క్లబ్ అధ్యక్షులు బి.వి.చంద్రశేఖర్, నాగళ్ల ఆంజనేయులు, యువజన సంఘం అధ్యక్షులు అచ్చుత నాగరమేష్, కుబేర వనిత, వాసవి క్లబ్ అధ్యక్షులు మద్దుల లక్ష్మి ప్రియ, వాసవి క్లబ్ జిల్లా నిర్వాహకులు యొండూరి సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ రాఘవేంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో ఈతకు దిగరాదు



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

రేపల్లె: కృష్ణానదికి వస్తున్న వరదల కారణంగా కెనాల్సుకు అధిక మొత్తంలో నీటిని విడుదల చేశామని తహసీల్దార్ మోర్లా శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పంట, మురుగు కాలువలు స్థాయికి మించి నీటితో ప్రవహిస్తున్నందున ప్రజలు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలువల్లో ఈతకు దిగడం.. పశువులను శుభ్రం చేసేందుకు దింపడం వంటి కార్యకలాపాలు ప్రమాదకరమన్నారు. నీటి ప్రవాహం తెలియక చిన్నారులు, పశువుల కాపరులు కాలువల్లోకి దిగే అవకాశం ఉందని.. ముందస్తుగా గ్రామాల్లో హెచ్చరికలు తెలియజేయాలన్నారు. అధికారులు గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్య పరచడంతో పాటు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

తబలా ఆర్టిస్టు సాంబిరెడ్డికి సత్కారం



సాంబిరెడ్డిని సత్కరిస్తున్న గాయినులు

తెనాలి: పట్టణానికి చెందిన సంగీత సంస్థ శ్రీవెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన బృందం ఆధ్వర్యంలో తబలా ఆర్టిస్ట్ సాంబిరెడ్డిని ఆదివారం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఘనంగా సత్కరించారు. సంకీర్తన బృందంలోని కొండపి వసుంధర శిష్య బృందం ఈనెల 11న విజయవాడ సప్తగిరి దూరదర్శన్ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి గీతాలు, శ్రీకృష్ణాష్టమి పర్వదిన భక్తిగీతాలను ఆలపించారు. ఆగస్టు 15న దేశభక్తి గీతాలు, 16న భక్తిగీతాలను దూరదర్శన్ ప్రసారం చేసింది. ఆయా గీతాలకు వాయిద్య సహకారం అందించిన దుండిపాలెంకు చెందిన తబలా ఆర్టిస్టు సాంబిరెడ్డిని గాయనీ బృందంలోని ఎస్.దేవిలలిత, జి.యశస్విని, వి.తేజ తులసి, ఎ.మౌల్యశ్రీ, ఎస్.భావన, ఎం.హరిప్రియలు సత్కరించారు. ఆలయ అర్చకుడు రొంపిచర్ల మారుతి చక్రవర్తి పిల్లలకు వేద ఆశీర్వచనం ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు, సంకీర్తన గురువు కొండపి వసుంధర, సభ్యులు కేశవరావు, తల్లం సావిత్రి, కారంపూడి రమాదేవి, వీరిశెట్టి రజిని పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన బృందం ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి అన్నమాచార్య కీర్తనలు, దేశభక్తి గీతాలను ఉచితంగా నేర్పిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గలవారు 92464 40685 సంప్రదించాలని కోరారు.

ముంపు పంటలను కాపాడాలి



నీట మునిగిన పంటచేలల్లో నాయకులు, రైతులు

తెనాలి: దేవరపల్లి అగ్రహారం భూములకు మురుగు నీటి కాలువలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.భావనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం తెనాలి రూరల్ మండలం గుడివాడకు చెందిన రైతులతో కలిసి ఆయన ముంపునకు గురైన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మురుగు కాలవను కోల్పోవడంతో పంట కాలువలకు వచ్చిన ముప్పును ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొలకలూరు–తెనాలి మధ్య దక్షిణ మధ్య రైల్వే మూడో రైల్వే లైన్ నిర్మాణం చేసేటప్పుడు మురుగు కాలువ తూములు ఊడిపోయాయని పేర్కొన్నారు. దీంతో 125 ఎకరాలకు పైగా అగ్రహారం భూములు మురుగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ.. సమస్యను తెనాలి సబ్ కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్లేందుకు సోమవారం తెనాలి రావాల్సిందిగా రైతులను కోరారు. రైతులు, కౌలు రైతులు తమ్మ శివరాం, నాగుబోయిన సుబ్రహ్మణ్యం, కడియాల శివరామ బ్రహ్మం, నాగుబోయిన హనుమంతరావు, శివయ్య, గోపతోటి జకరయ్య, కప్పల వెంకటేశ్వరరావు, గుంపెన రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.